క్లుప్తంగా

నిందితులను కఠినంగా శిక్షించాలి



జక్రాన్‌పల్లి: మండలంలోని పుప్పాలపల్లి గ్రామానికి చెందిన చాట్ల మహేష్ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ, బుధవారం సీపీ కల్మేశ్వర్‌కు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. చాట్ల మహేష్ కుటుంబానికి న్యాయం జరగాలంటే నిందితులకు, వారికి సహకరించిన వారికి తగిన శిక్ష పడాలని కోరారు. గ్రామస్తులు అంకం ప్రకాశ్, చాట్ల శేఖర్, సాయన్న, సాయినాథ్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మోపాల్: మండలంలోని తాడెం మాజీ సర్పంచ్ కూచన్‌పల్లి జలంధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు సాయిరెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతిచెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బుధవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు రాజారెడ్డి, మోసిన్‌ఖాన్, సంజీవ్, సాయిరెడ్డి, సతీష్ ఉన్నారు.

లైసెన్స్‌డ్ తుపాకీలు డిపాజిట్ చేయాలి

మోపాల్: మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతి (లైసెన్స్‌డ్)తో కూడిన తుపాకీలను కలిగి ఉంటే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో డిపాజిట్ చేయాలని ఎస్ఐ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా నిబంధనల ప్రకారం డిపాజిట్ చేయాలన్నారు. లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గంగాధర్ హెచ్చరించారు.

నియామకం



నిజామాబాద్‌అర్బన్: ఎమ్మార్పీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్‌గా మాక్లూర్ మండలం గంగరమంద గ్రామనికి చెందిన సరికెల పోశెట్టి నియమితులయ్యారు. ఈమేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ.. జిల్లాలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. అలాగే అనుబంధ సంఘాలైన ఎంఎంఎస్, ఎంఎస్పీ, వీహెచ్‌పీఎస్‌లకు కూడ అనుబంధంగా ఉంటు బాధ్యతలు చేపట్టాలని మందకృష్ణ మాదిగ ఆదేశించారు. ఈసందర్భంగా ఆయనకు పోశెట్టి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నిజామాబాద్‌నాగారం: విశ్వ హిందూ పరిషత్ నాయకుడు కాల భైరవ శ్రీనివాస్ బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా నివాసంలో ఆయనకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాలభైరవ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అర్బన్ ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరానన్నారు. నాయకులు మాదని శ్రీధర్, కొవ్వూరి జగన్, చిదుర శ్రీను, పాల్తీ రవి కుమార్ పాల్గొన్నారు.

ప్రజలు నిర్ణయిస్తే పోటీచేస్తా


అమర్‌నాథ్‌బాబు


బోధన్‌టౌన్(బోధన్): నియోజకవర్గ ప్రజలు నిర్ణయిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పెంటా ఖుర్దూ సొసైటీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు అమర్‌నాథ్‌బాబు అన్నారు. బోధన్‌లో బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో తాను ప్రజల మధ్యనే ఉన్నానని, పార్టీలకు అతీతంగా సేవలందించానని పేర్కొన్నారు. చక్కర కర్మాగారం, రైతుల సంక్షేమం కోసం పాదయా త్ర చేశానని గుర్తు చేశారు. వచ్చే 10 రోజులపాటు నియోజకవర్గంలో పాదయాత్ర చేసి ప్రజల ఆశీర్వదిస్తే ప్రజలకు సేవ చేసేందుకు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పేర్కొన్నారు. ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారని విలేకరులు ప్రశ్నించగా.. సమాధానాన్ని దాట వేశారు.


అమ్మవారి వేషధారణలో కళాకారులు


నగరంలోని మార్కండేయ మందిరం వద్ద గోండు కళాకారుల నృత్యాలు


డోలు వాయిస్తున్న ఒగ్గు కళాకారులు

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర


పులి వేషధారణలో విన్యాసాలు




ఒగ్గు కళాకారుల విన్యాసాలు


సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో..


శోభాయాత్రలో ఏర్పాటు చేసిన శివుడి ప్రతిమ


అమ్మవారి వేషధారణలో కళాకారుల నృత్యాలు


పోచమ్మగుడి వద్ద అమ్మవారి ఊరేగింపు

నిజామాబాద్ సిటీ: దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా తొమ్మిదిరోజుల పాటు పూజలందుకున్న దుర్గామాతకు బుధవారం భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా నగరంలో నిర్వహించిన దుర్గామాత శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. టపాసుల మోత, భజనలు, భక్తి పాటలు, మేళతాళాలు, డప్పు చప్పుళ్ళు, డీజే సౌండ్స్, సంప్రదాయ వస్త్రధారణ, మహిళల మంగళహారతులు, నృత్య ప్రదర్శనలు వెలుగు జిలుగుల మధ్య నగరమంతా సందడి వాతావరణం నెలకుంది. ఈ సందర్భంగా నిమజ్జనానికి వెళ్లిన అమ్మవార్లను దారిపొడవునా భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దేవీ మాత శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. శోభాయాత్రలో వివిధ కళాకారులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి.

వేలం పాట జోరు...

తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న మాత మండపంలో చివరిరోజు అమ్మవార్లకు కట్టిన చీరలు, కలశాలను నిర్వహకులు వేలంపాట వేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ఆ చీరలను వేలంపాటలో పోటాపోటిగా పాల్గొని దక్కించుకున్నారు. అలాగే నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అలాగే సిరికొండ మండలంలోని వివిధ గ్రామాల్లో దుర్గమాత నిమజ్జనం శోభాయమానంగా నిర్వహించారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): గతంలో ఎవరూ చేయనంతగా కోట్లాది రూపాయలతో నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశాని, ప్రజలు అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నగరంలోని తన స్వగృహంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఎమ్మెల్సీ కవిత, మంత్రి ప్రశాంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో అన్ని గ్రామాలు, గిరిజన తండాలకు బీటీ రోడ్లు వేశామన్నారు. మంచిప్ప రిజర్వాయర్ పూర్తయితే బీడు భూములకు సాగునీరందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.63కోట్ల నిధులతో చేపట్టిన మాధవనగర్ రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో దళితబంధు కింద రూ.110 కోట్లు, గృహలక్ష్మి కింద రూ.90 కోట్లు మంజూరు చేశామన్నారు. రూ.33.15కోట్ల నిధులతో ధర్పల్లిలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం, సిరికొండలో రూ.5 కోట్లతో ఐటీఐ మంజూరు, చీమన్‌పల్లిలో రూ.2.50కోట్లతో పీహెచ్‌సీ నిర్మాణం, డిచ్‌పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, జక్రాన్‌పల్లి, ధర్పల్లిలో రహదారుల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే రూ.670 కోట్లతో నియోజకవర్గంలో ఆర్‌అండ్‌బీ, పీఆర్ రోడ్లు, వంతెనలు నిర్మాణం చేపట్టామన్నారు. అలాగే ఇతర సంక్షేమ పథకాలకు రూ.వేలకోట్లకుపైగా నిధులు వెచ్చించినట్లు తెలిపారు.

అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా!



సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని అర్బన్ కార్యాలయంలో బుధవారం 33, 15వ డివిజన్‌కు చెందిన ఎంఐఎం, బీఆర్ఎస్ నుంచి మైనారిటీ యువకులు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరారు. ఈసందర్భంగా వారికి ధన్‌పాల్ బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎం నరేంద్రమోదీ చేపడుతున్న పథకాలకు ఆకర్షితులై యువకులు బీజేపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. బీజేపీ అన్ని మతాలకు సానుకూలంగా ఉంటుందని, ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. నాయకులు ఖాధర్, బాబాకాన్, సబీర్, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఖైసర్, షేక్ అన్వర్, సయ్యద్ పరుక్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌చాలీసా పారాయణంపై ప్రచారం



మాక్లూర్: తిరుపతిలో వచ్చే ఏడాది జనవరి 21న నిర్వహించనున్న కోటి హనుమాన్‌చాలీసా పారాయణ మహాయజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుధవారం గ్రామా ల్లో అయోధ్య ప్రచార రథంతో ప్రచారం చేశారు. మదనపల్లి, చిన్నాపూర్, అడవి మామిడిపల్లి, గుత్పలోఅయో ధ్య ప్రచారరథం ఊరేగింపు నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు.

కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత హామీలు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్

ధర్పల్లి: ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డు హామీలు మోసపూరితంగా ఉన్నాయని, ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వీజీగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత హామీలను నెరవేర్చడం లేదని, కనీసం రైతులకు నాలుగు గంటల కరెంటు ఇచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రజలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేపడుతున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల మాయమాటలను ప్రజలు ఎవరు నమ్మి మోసపోవద్దని సూచించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి, సర్పంచ్ ఆర్మూర్ బాలరాజు, నాయకులు చిన్నారెడ్డి, సురేందర్, పోతన్న తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,400	వెండి (కిలో)	76,200
22 క్యారెట్స్	57,535	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సడ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	10	20	పచ్చిమిర్చి	70	90
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	50	75	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భగవంత్ కేసరి(తెలుగు)-10.20,1.25, 4.25,7.25,10.30
స్క్రీన్-2	లియో(తెలుగు)-10.05,1.15, 4.25, 7.30, 10.40
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 10.10, 1.20,4.25, 7.30, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	లియో(తెలుగు)-11.55,3.20, 6.45, 10.10
స్క్రీన్-2	భగవంత్ కేసరి(తెలుగు) - 12.10,3.35,7.00,10.25
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-11.10,6.10 భగవంత్ కేసరి(తెలుగు)-2.45 యారియన్-2(హిందీ)-9.45
స్క్రీన్-4	యారియన్-2(హిందీ)-3.25 గణపతి(హిందీ)-6.35 లియో(తెలుగు)-9.30
దేవి	టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)
నటరాజ్	గణపతి(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	లియో(తెలుగు)

ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలి




డిచ్‌పల్లిలో అమృత కలశ యాత్రను ప్రారంభిస్తున్న ఎంపీడీవో గోపిబాబు.. ధర్పల్లిలో..



జక్రాన్‌పల్లిలో..


రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో..

డిచ్‌పల్లి/ధర్పల్లి/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని, దేశాభివృద్ధిలో భాగం కావాలని వివిధ మండలాల అధికారులు, నాయకులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పలు మండలాల్లో 'మేరీ మాటీ– మేరా దేశ్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డిచ్‌పల్లిలో ఎంపీడీవో టీపీఎస్ గోపిబాబు ఆధ్వర్యంలో అమృత్ కలశ్ యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. మేరీ మాటీ.. మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి సేకరించిన మట్టి, నవధాన్యాలు, ఇతర వస్తువులను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. అక్కడినుంచి ఢిల్లీలో నిర్మించే స్మృతి వనానికి మట్టిని కుండలో భద్రపరిచి పంపనున్నట్లు తెలిపారు. అనంతరం ఎక్స్ సర్వీస్‌మెన్, బర్ధిపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వసంత్‌రావును సత్కరించారు. అలాగే ధర్పల్లిలో ఎంపీడీవో లక్ష్మణ్ ఆధ్వర్యంలో అమృత్ కలశ్ యాత్ర నిర్వహించారు. జక్రాన్‌పల్లిలో ఎంపీడీవో బ్రహ్మానందం వివిధ శాఖల అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. రూరల్ మండలం ఎంపీడీవో మల్లేష్ ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు. అధికారులు యూసుఫ్‌ఖాన్, శ్రీనివాస్‌గౌడ్, మధురిమ, కలీం, జీపీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో మైనారిటీల చేరిక



బాల్కొండ: మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైనారిటీ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి సునీల్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. కాంగ్రెస్ విజయానికి సమష్టిగా కృషి చేయాలని సునీల్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో భారీర్యాలీ నిర్వహించారు.

శంభుని గుడి చైర్మన్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: నగరంలోని శివాజీనగర్ మున్నూరుకాపు సంఘంలో బుధవారం ఇటీవల శంభుని గుడి చైర్మన్‌గా నియమితులైన శివాజీనగర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గాండ్ల లింగంను సంఘ ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా దసరా అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ ప్రధాన కార్యదర్శి శెట్టిరాజు మాట్లాడుతూ.. గాండ్ల లింగం భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బంటు నరేందర్, సంయుక్త కార్యదర్శి నాంచారి యతిన్ కోశాధికారి ఆర్మూర్ రత్నాకర్, కార్యవర్గ సభ్యులు, పెద్దకాపులు తదితరులు పాల్గొన్నారు.